జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 30 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు

**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్గొండ మార్చి 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మామిడి తోరణాలు, పాడిపంటలు, ఆయురారోగ్యా లు, సుఖసంతోషాలతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రేషన్ కార్డున్న ప్రతీ తెలంగాణ బిడ్డకు సన్న బియ్యం అందించే సంక్షేమ కార్యక్రమం, ఉగాది పండగ సందర్భంగా రేపు సూర్యాపేటలో ప్రారంభించ ుకోబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ అమలు చేస్తూ పరిశ్రమల స్థాపన, ఉద్యోగ నియామకాలు, చక్కటి రహదారుల నిర్మాణంతో ప్రగతి దిశగా పరుగులుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం ఈ నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి బాట పట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరుకున్నారు. జీవితం..... తీపి, కారం, ఉప్పు, పులుపు, వగరు, చేదు వంటి షడ్రుచుల సమ్మేళనమని సందేశాన్నిచ్చే ఉగాది పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రకృతి పాడే వసంతగానం

# ఉగాది పండగ



**-వేప పువ్వు పచ్చడి విశిష్టత -జీవిత పరమార్థం -ఉగాది శుభ ముహూర్తం..ప్రాముఖ్యత.!**



నిడమానూరు,మార్చి29(ప్రజాజ్యోతి):ఉగాది...అనగానే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ తెలుగు సంవత్సరం ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది.చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఈ కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహశాంతులు వంటివి జరిపించుకుని సుఖంగా ఉడేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు. 'శ్రీ విశ్వావసు' నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి తెలుసుకుందాం.

-ఉగాది విశిష్టత:

చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంతోనే మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంలో 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని చెబుతుంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్ముతుంటారు. ఆదివారం నేటి నుంచే వసంత రుతువు కూడా ప్రారంభం అవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందిగా ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు.

శాలివాహనుడు పట్టాభిషక్తుడైన నేడు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ కూడా ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభం అయ్యింది ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ

# ఏప్రిల్ 25 నాటికి ఎస్టిపి పనులను పూర్తి చేయాలి

**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్గొండ మార్చి 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఏప్రిల్ 25 నాటికి నల్గొండ సమీపంలోని శేషమ్మ గూడెం వద్ద చేపట్టిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్, నల్గొండ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జె. శ్రీనివాస్, ఇంజనీరింగ్, పబ్లిక్ ొ

# చరిత్రలోనే ఇది చారిత్రాత్మక ఘట్టం

-పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట
-భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణా నుండి మొదలు
-ఆహార భద్రతకు సోనియాగాంధీ పెద్దపీట
- సోనియా గాంధీ ఆలోచనను అమలులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
-చౌక ధరల దుకాణాలలో బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు
-డీలర్ల కమిషన్ పెంపుకు యోచన
పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



## మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ



**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):** పవిత్ర రంజాన్ మాసం సందర్భం గా శనివారం పట్టణంలోని సీతారాంపురం కు చెందిన 47వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.ఎ.అలీమ్ మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడి దయతో సంపాదించిన వాటిలో పేదల కోసం ఎంతో కొంత ఖర్చు చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ఉచితంగా చీరలు అందించిన అలీమ్ కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

## భగత్ సింగ్ స్పూర్తితో ప్రజావ్యతిరేక విధానాలను ఎదురించి పోరాడాలి

**-ప్రగతిశీల యువజన సంఘం**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (ప్రజాజ్యోతి)**భగత్ సింగ్ ఇచ్చిన స్పూర్తితో యువతరం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదురించి పోరాడాలని జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, పీ వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన. భగత్ సింగ్ వర్ధంతి సభ పగడాల శివ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, పీ వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ హాజరై మాట్లాడుతూ దేశ విముక్తి కోసం చిన్నతనం లోనే స్వతంత్రోద్యమ బాట బట్టి 23 ఏళ్లకె ఉరికొయ్యకు వేలాడాడనీ, స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదు, పాలించే విధానం మారాలని, తెల్లదొరలు పోయి నల్ల దొరలు వచ్చినంత స్వతంత్రం కాదనీ, ప్రజలకు నిజమైన స్వేచ్ఛా, సమానత్వం వచ్చిన రోజే స్వతంత్రమని, మనిషిని మనిషి దోపిడీ చేసే వ్యవస్థ అంతమవ్వాలని, భగత్ సింగ్ కలలు గన్న సమాజం వచ్చిన నాడే నిజమైన స్వతంత్రమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి.వై. ఎల్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మారుజోడు సిద్దేశ్వర్ సాదుల శ్రీకాంత్ పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ పోచంపల్లి పట్టణ నాయకులు పోతగాళ్ల నర్సింహులు గోరుగంటి ముత్యాలు జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ కోశాధికారి శికిలం వెంకటేశ్ జిల్లా నాయకులు ఆకుల కృష్ణ శికిలం కుమారస్వామి ఇక్కిరి శ్రీనివాస్ కుండె బీరయ్య నాగరాజు వి.బాలరాజు ఆర్.ఉదయ్ తలారి వెంకటేశ్ నర్సింగరావు పగడాల సతీష్ గోరుగంటి నవీన్ కంసాని సతీష్ పోతగళ్ల ధనంజయ కరగల బాల నరసింహ కులను మోహన్ రెడ్డి ముఠాపురం కుమార వంగూరి శంకరయ్య నోముల నాగరాజు గుండు దానయ్య సురేష్ సత్తయ్య ప్రసాద్ కుమార్ ప్రవీణ్ హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం



**కోదాడ టౌన్, మార్చ్ 29 (ప్రజా జ్యోతి):**కోదాడ, అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు.శనివారం కోదాడ వైష్ణవి హాస్పిటల్ లో నకిరికంటి సుందర్ రావు అనంతగిరి గ్రామం వారికి అత్యవసర ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడకు చెందిన అమరబోయిన శ్రీకాంత్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పాడే వసంతగానం

# ఉగాది పండగ

### -వేప పువ్వు పచ్చడి విశిష్టత
### -జీవిత పరమార్ధం
### -ఉగాది శుభ ముహుర్తం..ప్రాముఖ్యత.!



**నిడమానూరు,మార్చి29(ప్రజాజ్యోతి):**ఉగాది...అన గానే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ తెలుగు సంవత్సరం ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది.చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఈ కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహశాంతులు వంటివి జరిపించుకుని సుఖంగా ఉడేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు. 'శ్రీ విశ్వావసు' నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి తెలుసుకుందాం.

**-ఉగాది విశిష్టత:**
చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంతోనే మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంలో 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని చెబుతుంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్ముతుంటారు. ఆదివారం నేటి నుంచే వసంత రుతువు కూడా ప్రారంభం అవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందిగా ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు.
శాలివాహనుడు పట్టాభిషక్తుడైన నేడు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ కూడా ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభం అయ్యింది ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం.. ఆ యుగానికి ఆది ఉగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

**-ఉగాది వేడుకలు:**
ఉగాది వేడుకలు,పూజలు శుభ ముహూర్తం ప్రకారం జరుగుతాయి. కాబట్టి మనం ఉగాది 2024 తిథి ప్రారంభం,ముగింపు తెలుసుకుని పండుగ జరుపుకోవాలి.- ప్రత్తిపాద పాడ్యమి తిథి 29 మార్చి2025 శనివారం సాయంత్రం 4.26నినిషాల నుంచి30 మార్చి 2025 ఆదివారం మధ్యాహ్నం 12.29నిల వరకు పూజ ప్రారంభం.ఉగాది పచ్చడి ని తినడానికి ఉదయం 06.05నిమిషాల 7.30 వరకు,09గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు శుభ సమయం ముగుస్తుంది.

**-ఉగాది పచ్చడి జీవితంలో పరమార్ధం:**
ఉగాది స్పెషల్ వేప పువ్వుతో చేసే పచ్చడి. ఆరు రుచుల సమ్మేళం.. చేదు, తీపి, పులుపు, వగరు, ఉప్పు, కారం ఇలా షడ్రులు కలిపి చేసేది. ఉగాది పచ్చడి. ఈ రుచులు జీవితంలోని పరమార్థాన్ని విడమర్చి చెబుతుందని.. సుఖదు:ఖాలు, కోపతాపాలు, ప్రేమాభిమానాలు, అభినందనలూ అవమానాలూ సహజం అని చెప్పకనే చెబుతుందని పెద్దలు చెబుతుంటారు. తీపి కోసం చేదును స్వీకరించినట్లే..గెలుపు కోసం ఓటమిని ఎదుర్కోవాలి.. రేపటి సుఖం కోసం ఈరోజు ఏర్పడిన కష్టాలను భరించాలనే జీవిత తత్వాన్ని భోదిస్తుంది.

**-ఉగాది పచ్చడికి కావాల్సిన పదార్థాలు:**

వేపపువ్వు, నీరు, బెల్లం, మామిడి కాయలు, చింతపండు రసం, ఉప్పు, పచ్చి మిర్చి లేక కొంచెం కారం, కొత్త కుండ

**-తయారు చేసే విధానం:**
కొత్త కుండను తీసుకుని ఒకటిన్నర కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల మామిడి తరుగు, కొద్దిపాటి వేప పువ్వులు, మూడు టేబుల్ స్పూన్ల బెల్లం, తగినంత ఉప్పు, రెండు సన్నగా తరిగిన పచ్చి మిరపకాయలు, ఒక టేబుల్ స్పూన్ల చింతపండు రసం తీసుకుని కలుపుకోవాలి. కావాల్సిన వారు కొంచెం శనగ పప్పు, కొబ్బరి ముక్కలు, కిస్ మిస్, చెరకు కూడా వేసుకుంటారు

**-ఆరోగ్య ప్రయోజనాలు:**

కొత్త బెల్లం ఆకలిని కలిగిస్తుంది. చింతపండు కడుపు వాతాల్ని పోగొడుతుంది. పచ్చి మిరపకాయలు శరీరంలో క్రిముల్ని నాశనం చేస్తుంది. మామిడి ముక్క జీర్ణ ప్రక్రియకు తోడ్పడుతుంది. వేప పువ్వు చేసే మేలు పలు విధాలుగా ఉంటుంది.

**-ఉగాది పచ్చడి:**
ఉగాది రోజు ముఖ్యమైనది ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ ఉగాది పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంటాయి.

**- అచ్చంగా ఆరు(షడ్ రుచులు )... జీవితానికి ఎన్నో లాభాలు**
శరీరంలోని వాత, పిత్త దోషాలను ఈ రుచి సమం చేస్తుంది. తీపి పదార్థాలను తీసుకోవడం వల్ల ఆయుర్దాయం పెరుగుతుంది, శరీరం దృఢంగా మారుతుంది. శక్తి అందుతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. అయితే వీటిని చాలా తక్కువగా తినాలి. లేదంటే శరీరంలో కఫ దోషం పెరుగుతుంది.ఫలితంగా అధిక బరువు, స్థూలకాయం, డయాబెటిస్ వంటి వ్యాధులు వస్తాయి. కనుక ఈ రుచి ఉన్న ఆహారాలను నిత్యం తక్కువ మోతాదులో తీసుకుంటే ఆరోగ్యంగాఉండవచ్చు.

## వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ కు రాష్ట్ర స్థాయి అవార్డు

### రాజశేఖర్ కు సంకల్ప ఎక్సలెన్స్ అవార్డు

**కోదాడ టౌన్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణానికి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ రాష్ట్రస్థాయి సంకల్ప ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.శనివారం హైదరాబాదులోని జేఎన్ టియూలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలు అందించిన 15 మందిని గుర్తించి సంస్థ అవార్డులు అందజేసింది. అందులో భాగంగానే సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుండ్రా రాజి, సెక్రటరీ రామలింగారెడ్డి,విశ్రాంత డిఎస్పి ఉమాకాంత రెడ్డి, భార్గవిల చేతుల మీదుగా రాజశేఖర్ అవార్డును అందుకున్నారు. వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే సమాజం కోసం తన వంతుగా విజయీబావ ట్రస్ట్ పేరిట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇవ్వడంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమగ్రేడ్ సాధించిన 120 మంది విద్యార్థులకు అవార్డులను అందజేసినందుకుగాను సంకల్ప ఫౌండేషన్ అవార్డును అందించింది. కాగా రాజశేఖర్ కు అవార్డు రావడం పట్ల పిఆర్టియు జిల్లా కార్యదర్శి తీగల నరేష్, అవోపా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, కిట్స్ కాలేజీ చైర్మన్ నీల సత్యనారాయణ, స్వర్ణ భారతి ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఓరుగంటి కిట్టు తదితరులు అభినందనలు తెలిపారు.



# తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టిన పార్టీ టిడిపి

## _ ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న చిన్నారి



**నాంపల్లి,మార్చి,29(ప్రజా జ్యోతి):**తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం నాంపల్లి మండల కేంద్రంలో తెదేపా మండల అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎన్టియుసి రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొలను వేణుగోపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోసుకొండ వెంకటేష్ పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ లు చేపట్టారు.పార్టీ జెండాలు ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టిన పార్టీ,పేదోడి జెండా టిడిపి అన్నారు. ఎన్టీఆర్ నాయకత్వంలో టిడిపి 294 సీట్లలో 2002 సీట్లు గెల్చుకుంది. ఈ విషయం భారత రాజకీయ చరిత్రలోనే పెన సంచలనం సృష్టించిందన్నారు.పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడమే కాకుండా పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి పేద ప్రజలకు అందుబాటులో ఉండే మండలిక వ్యవస్థను ఏర్పాటు చేయడం ఒక గొప్ప నిర్ణయం అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని అందుకు సిద్ధంగా ఉండాలనీ, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మేకల యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు దానబోయిన నరేష్,ఎదుల్ల రాములు, పూలె ప్రకాష్, చిర్రా యాదయ్య శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

## -నల్లగంతుల చందు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటా



**నిడమానూరు, మార్చి29(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పరామర్శించారు . శనివారం నిడమనూరు మండలం గుంటుపల్లి గ్రామానికి యూత్ నాయకులు నల్లగంతుల చందు తల్లి నల్లగంతుల నాగమ్మ కు రెండు కిడ్నీలు చెడిపోవడంతో పాటు డయాలసిస్ నడుస్తుంది .ఈ విషయం పై నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతు నల్లగంతుల చందు కుటుంబానికి తల్లి నాగమ్మ కు హాస్పిటల్లో అయ్యే ఖర్చుపరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అదేవిధంగా ప్రస్తుత నాగమ్మ ప్రస్తుతం ఖర్చులకు రూ.5వేలు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆర్థికం సహాయం అందించారు .అదేవిధంగా నల్లగంతుల చందు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆయన వెంట మండల నాయకులు శివ మారయ్య, మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం చిన్న వీరయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణాకర్ రెడ్డి ,బొబ్బ రాజిరెడ్డి ,యాదగిరి, పద్మనాభం, వెంకట్ రెడ్డి ,మర్రి మల్లయ్య ,చందు, శిరిశాలమల్లేష్ , గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా సహాయ కార్యదర్శిగా చెన్నూరు బాబు.



**నడిగూడెం, మార్చి 29, ప్రజా జ్యోతి:**నడిగూడెం మండల కేంద్రానికి చెందిన చెన్నూరు వెంకటేశ్వర్లు( బాబు)ను ఆర్యవైశ్య మహాసభ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నిక చేసినట్లు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు ఎంపటి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూనె నాగన్న అధ్యక్షతన జరిగిన ఆర్యవైశ్యల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలో సభ్యత్వం తీసుకొని సంఘం బలోపేతానికి ఆర్యవైశ్యులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి మధు మఠంపల్లి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ఉపాధ్యక్షులు చల్లా ప్రకాష్ రావు, నడిగూడెం రామాలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం, ఆర్యవైశ్య జిల్లా బాధ్యులు అశోక్ కుమార్, శ్రీకాకుళం రాము, మొరిశెట్టి వెంకట రమణారావు, ఇమ్మడి వెంకట ప్రసాద్, అనంతగిరి మండల అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, వందనపు మోహన్ రావు, గజ్జి అప్పారావు, వందనం సూర్యప్రకాశరావు, కేవీఎస్ఎన్ గుప్తా, దివ్వెల శ్రీనివాసరావు, సోమ శ్రీనివాసరావు, కుక్క డప్పు అచ్చయ్య ,భవిరిశెట్టి సత్యనారాయణ చిత్తలూరి విశ్వేశ్వరరావు, కారం శెట్టి శ్రీనివాసరావు, చల్లా కృష్ణయ్య, ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.

# నిడమానూరు మార్కెట్ డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



**నిడమనూరు,మార్చి 29(ప్రజాజ్యోతి)**: మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ యాకూబ్ అలీ గతకొద్ది రోజుల క్రితం మరణించాడు .ఈ విషయం పై నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి మృతుడు యాకుబ్ కుటుంబాన్ని పరామర్శించి.అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, ముంగిశివమారయ్య,మాజీ సర్పంచ్ విజయ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం చిన్న వీరయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణాకర్ రెడ్డి ,బొబ్బ రాజిరెడ్డి ,మహమ్మద్ జానీ పాషా,యాదగిరి, పద్మనాభం, వెంకట్ రెడ్డి ,మర్రి మల్లయ్య ,చందు,శిరిశాల మల్లేష్ ,గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,
తదితరులు,పాల్గొన్నారు.

# ముస్లీ సోదరులకు రంజాన్ తోఫాలు పంపిణి



**వలిగొండ మార్చి 29(ప్రజాజ్యోతి ):** మండలంలోని మొగిలిపాకలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి సౌజన్యంతో ఆ గ్రామంలోని 65 మంది ముస్లిం కుటుంబ ాలకు రంజన్ తోఫాలు శనివారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముస సోదరులకు సుచించారు. ఈ కార్యక్రమంలో భీమ నబోయిన భిక్షపతి, జడిగే భిక్షపతి, జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేష్, భీవ ఁనబోయిన నరసింహ,వెలిసోజు విష్ణు చారి,పబ్బు సత్తయ్య, ఇంద్ర రెడ్డి,షేక్ సైదులు,షేక్ మౌలానా,షేక్ ఖాసిం, ముద్దసాని శేఖర్ రెడ్డి, జడిగే మహేష్,ఉకుర్తి బిక్షపతి,మొగిలిపాక పెంటయ్య,జడిగే మల్లయ్య,ముద్దసాని వెంకట్ రెడ్డి,షేక్ అజిత్ తదితరులు పాల్గొన్నారు

# పౌర హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది : డిప్యూటీ తహసిల్దార్.



**నడిగూడెం, మార్చి 29, ప్రజా జ్యోతి:**పౌర హక్కులకు భంగం కలిగించ కుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నడిగూడెం మండల డిప్యూటీ తహశీల్దార్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు.శనివారం మండలంలోని సిరిపురంలో పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించా రు.పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం రామలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి శ్రీను,అంగన్వాడీ టీచ ర్లు,ఆశా కార్యకర్తలు,విద్యుత్ అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## నడిగూడెంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**నడిగూడెం ,మార్చి 29 ,ప్రజా జ్యోతి:**టిడిపి పార్టీ తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నడిగూడెంలో పార్టీ కార్యాలయం నందు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తర్వాతనే ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇప్పటికీ టిడిపి పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండు నాగేశ్వరావు, పల్లపు నాగేశ్వరావు, బూరుగడ్డ థామస్, దేవరంగుల వీరన్న, దేవరంగుల దుర్గారావు, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులు.



నడిగూడెం ,మార్చి 29, ప్రజా జ్యోతి:తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో 5 లక్షల రూపాయలతో నిర్మించే మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్లాస్టింగ్ పనులు వేగవంతంగా చేపడుతు న్నట్లు హౌసింగ్ ఏఈ జై. మూర్తి శనివారం తెలిపారు.రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశానుసారంతో పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వేగవంతంగా పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఏడాది ప్రజలకు మరింత సౌభాగ్యం తేవాలి...!

**- నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):** నూతన ఏడాది ప్రజలకు సౌభాగ్యాలను, సిరులను కురిపించాలని ఆకాంక్షించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). శనివారం స్థానికంగా క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శ్రీ విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలుతెలియజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలనలో కాంగ్రెస్ దూసుకుపోతుంద న్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు. ఈ కొత్త ఏడాదిలో నూతన సేవా కార్యక్రమాల ను ప్రారంభించనున్నట్లు, త్వరలో విధివిధానాలను తెలుపుతామన్నారు ఎమ్మెల్యే బిఎల్ఆర్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు.

## విశ్వవిద్యాలయ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ

**ఎంజియూ ఆకస్మిక పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నల్గొండ మార్చి 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి సర్వదా సిద్ధమని ఆకస్మిక పర్యటనలో పునరుద్ఘాటించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ను బడ్జెట్ గా మార్పునకు మరియు కొత్త కోర్సుల ప్రవేశ పెట్టే ప్రణాళికలను అందించాలని సూచించారు. ఉత్తమ పరిశోధనలు జరగాలని, విశ్వవిద్యాలయ అభివృద్ధి కి మరిన్ని ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. నాణ్యమైన విద్యనందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్ట పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, సుధారాణి, డా. మారం వెంకటరమణారెడ్డి, డా!! నీలకంఠం శేఖర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలి.....

**తెలుగు ప్రజలకు ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు**



**నల్గొండ మార్చి 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలుగు ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండగను వైభవంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ప్రియదర్శిని మేడి కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిలాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలని ఆమె అన్నారు.

# రౌడీ షీట్లను తక్షణమే ఎత్తివేయాలి

**ఉద్యమకారులకు తప్పని తిప్పలు**
**నేటికీ రద్దు కానీ కేసులు**
**ఆదుకోవాలంటున్న తెలంగాణ ఉద్యమకారులు**
**ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న వర్ర వెంకట్ రెడ్డి**




**హాలియా,మార్చి29(ప్రజా జ్యోతి)** రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని కళలు కన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో తాము సైతం అంటూ ఎంతో మంది విద్యార్థులు, యువకులు మమేకమయ్యారు. లాటి దెబ్బలు తిన్నారు.జైలు జీవితం గడిపారు.ఎన్ని కష్టాలైనా స్వరాష్టమే లక్ష్యమంటూ ఉద్యమానికి ఊపిరి పోశారు.ఆ ఉద్యమం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.రాజకీయ నాయకులకు పదవులు వచ్చాయి, ఉద్యోగులకు పదోన్నతులు వచ్చాయి.కేసుల పాలైన ఎంతోమంది యువకులు నాటి నుంచి బయటపడలేక నేటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కేసులు ఎత్తివేస్తానని గత ప్రభుత్వం ప్రకటించి చిన్నాచితక కేసులు తొలగించి పూర్తిగా కేసులు ఎత్తివేయకపోవడంతో నేటికీ ఉద్యమకారులు కోర్టుల చుట్టూ తిరగడం తప్పడం లేదంటూ ప్రజా ప్రభుత్వం లోనైన రౌడీ షీట్ల నుంచి విముక్తి కల్పించాలని బాధితుడు వర్ర వెంకటరెడ్డి తమ గోడు వెళ్ళబోసుకుంటూ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యమం సమయంలో ఉద్యమకారులపై నమోదైన రౌడీషీట్లను ఎత్తివేయకపోవడంతో కుటుంబము,పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉన్నదని తక్షణమే ఉద్యమకారులపై నమోదైన రౌడీ షీట్లను ఎత్తివేసి కుటుంబానికి పిల్లలకు భరోసా కల్పించాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.దీనిపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ అణగారిన వర్గాల పార్టీ

**- రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది**
**- మతతత్వంతో బిజెపి పాగా వేయాలని చూస్తుంది**
**- ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**



**నల్గొండ మార్చి 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల



సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర సన్నాక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, సంవిధాన్ కార్యక్రమం తీసుకొచ్చారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆనాడు అణగారిన వర్గాలకు రిజర్వేషన్, రాజకీయ ప్రాముఖ్యత కల్పించాడని అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తుందని ఆరోపించారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జైశ్రీరామ్ నినాదంతో మతతత్వం పేరుతో బాగా వేయాలని చూస్తుందని విమర్శించారు. మోడీ, అమిత్ షా భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు. ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీనేని పేర్కొన్నారు. మతతత్వంతో పాలన సాగిస్తే ప్రజల భవిష్యత్తుకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అణగారిన వర్గాలు, అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా గ్రామాలలో పాదయాత్ర నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. సీడ్ కార్పొరేషన్



చైర్మన్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందని పేర్కొన్నారు. మతతత్వంతో పాలన సాగిస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ పటిష్టత కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ చైర్మన్ మల్లాది పవన్, కో-ఆర్డినేటర్ శత్రు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ వలనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముందు చూపుతో అణగారిన వర్గాల సంక్షేమం కోసం భారత రాజ్యాంగాన్ని రూపొందించాడని అన్నారు. కేంద్రంలోని నాయకులు రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.జై బాపు, జై భీమ్, జై సన్నిధానం నినాదాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు, శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంజీవ్ ముదిరాజ్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25 నాటికి ఎస్టిపి పనులను పూర్తి చేయాలి

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్గొండ మార్చి 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఏప్రిల్ 25 నాటికి నల్గొండ సమీపంలోని శేషమ్మ గూడెం వద్ద చేపట్టిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్, నల్గొండ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జె. శ్రీనివాస్, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును తనిఖీ చేశారు. 2014 లో 38 కోట్ల రూపాయలతో ఈ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మంజూరు అయిందని, ఇప్పటివరకు పనులు పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు. నల్గొండ పట్టణంలో దాదాపు 80 శాతం ఇండ్లు ఎస్టిపి కనెక్షన్లు కలిగి ఉన్నాయని, ముఖ్యంగా వెంకటేశ్వర కాలనీ, రాఘవేంద్ర కాలనీ లాంటి అన్ని కాలనీలకు ఎస్టీపి కనెక్షన్ ఉందని, తక్కిన ఇండ్లకు కూడా ఎస్టీపీ కనెక్షన్లు ఇస్తామని, అందువలన రానున్న 25, 30 రోజుల్లో ఎస్ టి పి నిర్మాణం పూర్తిచేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పూర్తి చేయడంతో పాటు, చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటించాలని, టైల్స్, పెయింటింగ్ వంటి వాటన్నింటినీ ఏర్పాటు చేయాలని చెప్పారు. నర్సప్పగూడ వద్ద ఇంకా అదునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మరో ఎస్టిపి నిర్మాణాన్ని చేపట్టనున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ జిల్లాలో ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి పనులను తాము చేపట్టబోమని ఆయన స్పష్టం చేశారు. ఎస్ టి పి నిర్మాణంలో జిల్లా కలెక్టర్ తో పాటు, ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్మాణాన్ని త్వరితగతన పూర్తి చేయాల్సిందిగా పునరుద్ఘాటించారు. నల్గొండ పట్టణ కేంద్రం నడిబొడ్డున ఉన్న ఎన్జీ కళాశాల మైదానంలో హరితహారం మొక్కలు నాటించాలని, గార్డెన్ ఏర్పాటు చేయాలని, కళాశాల మైదానంలోఎవరు చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఫ్లైఓవర్లకు పెయింటింగ్ వేయించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం మంత్రి ఛాయా సోమేశ్వర దేవాలయం వెనక వైపు ఉన్న డై సింగ్ కుంట రోడ్డును, అక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.



మహాశివరాత్రి సందర్భంగా పచ్చల సోమేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే వాహనాల పార్కింగ్ అభివృద్ధి కై స్థలాన్ని పరిశీలించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్డిఓ అశోక్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# ఘనంగా అమ్మకు వందనం కార్యక్రమం

## -తల్లిని మించిన దైవం లేదు

## నారాయణ హైస్కూల్ సూర్యాపేట జిల్లా



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల నారాయణ హైస్కూల్ లో శనివారం అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లులకు పాద పూజ చేశారు.అనంతరం ఏజీఎం రమేష్ రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతంగా ఎదగాలని అన్నారు.తల్లులను గౌరవించడం,ప్రేమించడం మన ధర్మమని అన్నారు.బిడ్డలపై తల్లి ప్రేమ అపారమైనదని,ఆ ప్రేమకు ఎవరు సాటి రారని అన్నారు.సమాజంలో పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర ప్రధానమైనదని అన్నారు.నేటి ఆధునిక యుగంలో విద్యార్థులకు అమ్మ గొప్పతనం, వారి నిస్వార్థమైన ప్రేమ, సేవలు,త్యాగం తెలియాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.తమ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యా బోధనను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత,వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి,నాగరాజు,సుమన్,ఏవో రహీమోద్దీన్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ నిత్యావసర సరుకులు పంపిణీ



**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (ప్రజాజ్యోతి)** పోచంపల్లిలోని చేనేత కార్మికుల 20 కుటుంబాలకు స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా బియ్యం మరియు నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మురళి మాట్లాడుతూ పేద కార్మికులందరికీ సంస్థ అందజేసిన నిత్యవసర వస్తువులు వీరి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేయడం జరిగింది. అనంతరం చేనేతలు స్ఫూర్తి ఫౌండేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ మురళి, నరహరి, కృష్ణ, యాదగిరి, రావు, శర్మ, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకోని స్వయం ఉపాధి పొందాలి

**రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం**

**- నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు**



**రామన్నపేట మార్చి 29 ప్రజా జ్యోతి** ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని నోముల విష్ణు యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం రామన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్దిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితమై ందన్నారు.. రాజీవ్ యువ వికాస పథకం ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు కాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చేసి ఏప్రిల్ 5 వరకూ ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని యువతకు ఆయన సూచించారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ అర్ సి) అడ్డగూడూర్ మండల అధ్యక్షుడి ఎన్నిక

**అడ్డగూడూర్ మార్చి29 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండలం చౌళ్ల రామారం గ్రామానికి చెందిన కూరాకుల శ్రవణ్ కుమార్ ను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ అర్ సి) అడ్డగూడూర్ మండల అధ్యక్షుడి గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు అందించారు. గ్రేటర్ హైదరాబాద్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ముందుకు పోతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి )ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా కూరకుల శ్రవణ్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవిని ఎంతో బాధ్యతతో నీతి నిజాయితీగా నిర్వహిస్తానని, సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామని అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాముల నారాయణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు, మేడ్చల్, యాదాద్రి, హనుమకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల అధ్యక్షులు మద్రపు నాగార్జునరావు, ముక్కెర్ల బిక్షపతి, విసంపెల్లి నగేష్, చారగొండ బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ఐడి కార్డ్స్ వింగ్ ఆవునూరి కిషోర్, యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఖైరతాబాద్ డివిజన్స్ అధ్యక్షులు కళ్యాణ్, మమత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు అందించారు. గ్రేటర్ హైదరాబాద్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ముందుకు పోతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి )ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల అనుసరము పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కూరాకుల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవిని ఎంతో బాధ్యతతో నీతి నిజాయితీగా నిర్వహిస్తానని, సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తానని మండలం లో అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాముల నారాయణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు, మేడ్చల్, యాదాద్రి, హనుమకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల అధ్యక్షులు మద్రపు నాగార్జునరావు, ముక్కెర్ల బిక్షపతి, విసంపెల్లి నగేష్, చారగొండ బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ఐడి కార్డ్స్ వింగ్ ఆవునూరి కిషోర్, యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఖైరతాబాద్ డివిజన్స్ అధ్యక్షులు కళ్యాణ్, మమత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుందూరు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్



**నిడమనూరు,మార్చి 29(ప్రజాజ్యోతి):**నిడమనూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత తొమ్మిది రోజుల క్రితం మృతి చెందాడు .ఆయన మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కుందూరు లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ మాట్లాడుతూ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు యడవెల్లి వల్లభరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నంచిన్న వీరయ్య,మాజీ జెడ్పిటిసి రామేశ్వరిమట్టారెడ్డి,ముంగిశివమారయ్య, చేకూరి వంశీ,చెరక శ్రీను,చాం ల యాదగిరి రెడ్డి, కరుణాకర్ రెడ్డి,కుందూరు దేవెందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు మెరుగు శ్రీనివాస్ ,మెరుగు మధు, చాపల వెంకట్ రెడ్డి, మంగు నాయక్,రవీందర్ రెడ్డి, మైసయ్య ,తదితరులు, పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి



**తుంగతుర్తి, మార్చి 29,(ప్రజా జ్యోతి):**మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా మండల ప్రజలకు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులకు నాయకులకు కార్యకర్తలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ... శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్ని శుభాలు విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంఘమంగా మారాలని సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు.ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని అన్నారు. తెలుగు కొత్త సంవత్సరంలో నియోజకవర్గ సుభిక్షంగా ఉండాలని పల్లెలో పట్టణాల్లో ప్రతి ఇల్లు కలకలలాడాలని మన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని గిరిధర్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో పేద ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయి అని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులను కలసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



**రామన్నపేట మార్చి 29 ప్రజా జ్యోతి.**రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల రాజమల్లయ్య మరణించగా అతని యొక్క ఇంటి వద్ద దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది అలాగే బాచుపల్లి గ్రామంలో బొక్క పూలమ్మ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఈ కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ,సింగిల్ విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్ రెడ్డి, నాయకులు మారోజు అనంత చారి ,పులిపలుపుల వీరస్వామి, మిర్యాల మల్లేశం, మామిళ్ల అశోక్ ,గర్దాస్ విక్రమ్ ,బత్తిని మహేష్, మోటి నరేష్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఆవుల సత్తయ్య, కదారి శివ ,నాగరాజు అశోక్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ అర్ సి) అడ్డగూడూర్ మండల అధ్యక్షుడి ఎన్నిక



**అడ్డగూడూర్ మార్చి29 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండలం చౌళ్ల రామారం గ్రామానికి చెందిన కూరాకుల శ్రవణ్ కుమార్ ను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ అర్ సి) అడ్డగూడూర్ మండల అధ్యక్షుడి గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు అందించారు. గ్రేటర్ హైదరాబాద్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ముందుకు పోతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి )ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా కూరకుల శ్రవణ్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవిని ఎంతో బాధ్యతతో నీతి నిజాయితీగా నిర్వహిస్తానని, సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామని అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాముల నారాయణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు, మేడ్చల్, యాదాద్రి, హనుమకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల అధ్యక్షులు మద్రపు నాగార్జునరావు, ముక్కెర్ల బిక్షపతి, విసంపెల్లి నగేష్, చారగొండ బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ఐడి కార్డ్స్ వింగ్ ఆవునూరి కిషోర్, యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఖైరతాబాద్ డివిజన్స్ అధ్యక్షులు కళ్యాణ్, మమత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులు అందించారు. గ్రేటర్ హైదరాబాద్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ముందుకు పోతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి )ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల అనుసరము పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కూరాకుల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవిని ఎంతో బాధ్యతతో నీతి నిజాయితీగా నిర్వహిస్తానని, సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తానని మండలం లో అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాముల నారాయణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు, మేడ్చల్, యాదాద్రి, హనుమకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల అధ్యక్షులు మద్రపు నాగార్జునరావు, ముక్కెర్ల బిక్షపతి, విసంపెల్లి నగేష్, చారగొండ బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ఐడి కార్డ్స్ వింగ్ ఆవునూరి కిషోర్, యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఖైరతాబాద్ డివిజన్స్ అధ్యక్షులు కళ్యాణ్, మమత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మోసం

### విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



**రామన్నపేట మార్చి 29 ప్రజాజ్యోతి.**రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తడం జరిగింది జనవరి 26వ తేదీ రోజే పథకాలు అమలు చేస్తామని రైతు భరోసా నిధులు ఆరోజు రాత్రి విడుదల చేస్తామని చెప్పి నేటికీ మూడు నెలలైనా ఇంతవరకు రైతులందరికీ రైతు భరోసా నిధులు రాలేదు అలాగే ఇండ్లకు సంబంధించి అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ గ్రామంలో ఎవరికీ ఇండ్లకు సంబంధించిన ప్రక్రియనే మొదలు కాలేదు రైతు ఆత్మీయ భరోసా భూమిలేని రైతు కూలీలందరికీ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్కరికి రైతు ఆత్మీయ భరోసా ఇవ్వలేదు ఇప్పుడు కొత్తగా రేపు వచ్చే స్థానిక ఎన్నికల్లో మరలా ప్రజలను మోసం చేయడానికి రాజీవ్ యువ వికాసం అనే కొత్త నాటకానికి తెరలేపి మరలా మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీళ్ల దయాకర్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, నాయకులు మిరియాల మల్లేశం ,రామిని లక్ష్మణ్, ఎండి అజాజ్, ఎడ్ల రామచంద్రారెడ్డి ,ఆవుల సత్తయ్య, మోటే నరేష్ ,ఎండి మోసబ్, బాసాని రాజు ,లవణం ఉపేందర్ , ఏంటి అంజద్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు పై దృష్టి పెట్టాలి

### లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి
### ఎల్ఆర్ఎస్, ఆస్తి పన్ను చెల్లింపు గడువు పెంచాలి
### 6 గ్యారంటీలు గ్యారంటీగా అమలు చేయాలి
### - విలేకర్ల సమావేశంలో జూలకంటి



**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):**ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి దృష్టిపెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు.శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి, ఎస్ ఆర్ ఎస్ పి, డిండి ఎత్తిపోతల పథకం, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు నిధులు లేక నిలిచిపోయాయని వెంటనే దీనిపై సమీక్ష సమావేశం నిర్వహించి నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని లిఫ్టులను ప్రాజెక్టు అంతర్భాగంలోకి తీసుకొని ప్రభుత్వ నిర్వాహణ బాధ్యతలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆరుగ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేసి చిత్తశుద్ధినినిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం యాసంగి సీజన్ ధాన్యం మార్కెట్లోకి వస్తుందని ధాన్యానికి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం కారణంగా రైతులపండించి పట్టుకు మద్దతు ధర అంద డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్, ఆస్తి పన చెల్లింపు గడువు మరో నెలరోజుల పాటు పొడిగిం చాలని డిమాండ్ చేశారు. గడువు చివరి రోజుల్లో ఆస్తి పనిపై వడ్డీ రాయితీ ఇవ్వడం వల్ల ఎక్కువ మంది గృహ వాణిజ్య వినియోదారులు పన్నులు చెల్లించలేకపోయారని, అదేవిధంగా ఎల్ఆర్ఎస్ విషయంలో అనేక ఇబ్బం దులు ఉన్నాయని వాటిని తొలగించి ఫీజు రాయితీ 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అడవి దేవులపల్లి లో సత్రశాల బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన ట్లయితే వ్యవసాయం పారిశ్రామికరాగం అభివృద్ధి చెందడంతో పాటు రెండు రాష్ట్రాలకుప్రయోజకరంగా ఉంటుందని ప్రజలకు దూరం తగ్గుతుందని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పై ముఖ్యమంత్రి దిష్టి సారించి సమీక్ష పెట్టి సమస్యలనుపరిష్కరి ంచాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయ కులు రవి నాయక్, పాదురీ శశశిధర్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, లక్ష్మీనారాయణ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**యాదాద్రి జిల్లా ప్రముఖ న్యాయ వాది**

**సామ రాజేందర్ రెడ్డి**

**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**హాజరైన పలువురు మైనారిటీ ప్రముఖులు**







**భువనగిరి,మార్చ్ 29 (ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా మరియు పట్టణ ప్రముఖ న్యాయవాది,సామ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులకు పట్టణం లోని క్లబ్ పక్కన తన కార్యాలయం వద్ద ఇఫ్తార్ విందును,ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా ముస్లిం మైనార్టీలకు సోదర భావంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ మాసంలో,ఎంతో కఠోరంగా ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే భువనగిరి పట్టణ,ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు.అలాగే ఎల్లప్పుడూ ముస్లిం,మైనార్టీలకు ఇతర వర్గాల వారికి న్యాయపరంగా అందుబాటులో ఉంటానని తెలిపారు.అలాగే ఆర్కిటిక్ ఓవర్ సీస్ ఎడ్యూ కేషనల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ చామల బాను చందర్ రెడ్డి మాట్లాడుతూ,హిందూ ముస్లిం బేదాభిప్రాయం లేకుండ అందరు కలిసి మెలిసి ఉండాలని ఇఫ్తార్ పార్టీ లో విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎండీ యూనుస్,బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మజహర్ బబ్లు,నాయకులు ఎండీ ఇఫ్తేఖార్,శియా అసోసియేషన్ అధ్యక్షులు రజా హుస్సేన్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఇస్మాయిల్ ఆసిఫ్,కరీం అద్నాన్ అంజాద్, ఆరిఫ్ సైదులు మైనారిటీ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లైట్లు లేని మున్సిపల్ వాహనాలతో వాకర్స్ కు పొంచివున్న ప్రమాదం

**పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ...**

**వాహనాల మరమ్మత్తులపై పెట్టండి సార్లు....!**



**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):** తెల్లవారుజామున మసక చీకటిలో చెత్త ఎత్తే ఎందుకు దూసుకు వస్తున్న వాహనాలకు లైట్లు లేకపోవడంతో ... వ్యాయామం కోసం వెళ్తున్న వాకర్స్ కు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. మిర్యాలగూడ మున్సిపాలిటీలో చెత్త సేకరణ కు వినియోగించే ట్రాక్టర్లు, ఇతర వాహనాలు కొన్నింటికి లైట్లు లేవు. ఉదయం ఐదు గంటలకే వీధిలైట్లు బంద్ చేయడంతో బజార్లను చీకటిమంగా ఉంటున్నా యి. వ్యాయామం చేసేం దుకు చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు రోడ్లపై వాకింగ్ చేస్తూ ఉంటారు. ఆ సమయంలో చెత్త వాహనాలు దూసుకు వస్తుండటంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందంటూ పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలకు లైట్లే కాకుండా, కొన్నింటికి బ్యాటరీలు లేక సెల్ఫ్ మోటర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో తరచూ జనాలతో వాహనాలు నెట్టుకోవాల్సి న పరిస్థితి వస్తుందని, ఏళ్ల తరబడి కొన్ని వాహనాలు మరమ్మత్తులు నోచుకోక కార్యాలయ ఆవరణలోనే వృధాగా పడి ఉన్నాయని సిబ్బంది కొందరు వాపోతు న్నారు. టార్గెట్ పెట్టుకొని పన్నుల వసూలు చేయ డంలో కనబరిచే శ్రద్ధ, వాహనాల మరమ్మత్తులపై కూడా పెట్టాలని పుర ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ సాధింపుల తోటే కాలం గడిపిన పాలకవర్గం ముగిసిపోయిందని, ప్రత్యేక అధికారుల పాలనలో ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాలకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి


**మంత్రి పదవి ప్రకటించాలి...**

**మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**



**నడిగూడెం, మార్చి 29, ప్రజా జ్యోతి:**కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న, అన్ని రకాలుగా అర్హతలు కలిగిన సీనియర్ శాసనసభ్యులు మాజీ పిసిసి అధ్యక్షులు ప్రస్తుత పౌరసరఫరా శాఖ మరియు భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సతీమణి అయిన నలమాద పద్మావతి రెడ్డి గారికి మంత్రి పదవిని నేడు హుజూర్నగర్ లో జరుగుతున్న ఈ సమావేశంలో ప్రజా పాలన ఇంకా అత్యధికంగా కొనసాగే విధంగా జరుగుతున్న మంత్రివర్గ విస్తరణలలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారు ప్రకటించి తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కోదాడ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించుటకు ఓ దిక్సూచిగా చూపించటకు గు నిర్ణయం తీసుకోవాలని నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ముఖ్యమంత్రి గారిని కోరారు

## ఎమ్మెల్సీని కలిసిన కాంగ్రెస్ నాయకులు.



**చండూరు మార్చి 29 (ప్రజా జ్యోతి)**చండూరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ను. ఈరోజు కలిసి శాలువాతో సన్మానం చేసితిమి . కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి. చింతమల్ల గోపాల్. పెరిక హరిప్రసాద్. తదితరులు పాల్గొన్నారు

## కనకదుర్గ దేవాలయం హుండీ లెక్కింపు




**చిట్యాల మార్చి 29(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శనివారం నాడు దేవాదాయ శాఖ పరిశీలకురాలు సుమతి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది 07.08.24 నుండి 29.03.25 వరకు గాను వచ్చిన ఆదాయము రు.87,660/-వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ పాటి మాధవరెడ్డి,పొన్నం లక్ష్మయ్య,రెవిన్యూ అధికారి జి మమత,మున్సి పల్ అధికారి మెడబోయిన శ్రవణ్, కానిస్టేబుల్స్ నాగరాజు,సత్యనారా యణ,ఆలయ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎన్నారైలు సహకరించాలి

**- వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**-10 లక్షలతో ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలను మార్చిన వి సాఫ్ట్ కన్సల్టింగ్**

**-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



కోదాడ టౌన్, మార్చి 29 (ప్రజాజ్యోతి):ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎన్నారైలు సహకరించాలని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వి సాఫ్ట్ కన్సల్టింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు వీరమాచనేని వసుంధర ఫౌండేషన్ ద్వారా బాలాజీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేయాలన్న తలంపుతో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ చూపించి పది లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఫర్నిచర్ టాయిలెట్స్, స్కూల్ యూనిఫామ్, షూస్, మౌలిక వసతులు కల్పించారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఈ పాఠశాలకు కావలసిన అన్ని వసతులు కల్పనకు మరింత ఆర్థిక సహకారం కల్పించుటకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరమాచినేని వసుంధర ఫౌండేషన్ సభ్యులు వీసా కన్సల్టింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ వీరమాచినేని పూర్ణ భాస్కర్ ,రాధిక, గోపాలకృష్ణ, సురేష్ మాధవి, బాలాజీ నగర్ కాంగ్రెస్ నాయకులు సైదా నాయక్, స్వామి నాయక్, ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కి ఘన సన్మానం



**నాంపల్లి,మార్చి,29(ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నల్గొండ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే...ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి నాంపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ యాదవ్, రేవల్లి కొండల్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదేపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పండగ రోజుల్లో కూడా... పన్నులు చెల్లించేఅవకాశం కౌంటర్లు తెరిచే ఉంటాయి

**- మున్సిపల్ కమిషనర్**



**మిర్యాలగూడ,మార్చి 29, ( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ పట్టణ ప్రజల సౌకర్యార్థం 90శాతం వడ్డీ రాయితీ తో ఆస్తి పన్నులు, నల్లా బిల్లుల చెల్లింపు కోసం పండుగ రోజుల్లో కూడా అవకాశం కలిపిస్తున్నామ న్నారు మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్. శనివారం స్థానికంగా మాట్లాడుతూ ఈ నెల 30 ఓన ఉగాది, 31న రంజాన్ పండుగల సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ విలేఖరులకు తెలిపారు. పట్టణ ప్రజలు కౌంటర్ లో ఆస్థి పన్నులు, నల్లా బిల్లులుచెల్లించవలసినదిగా కోరారు.ఆస్తి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి మిర్యాలగూడ పట్టణాభివృద్ధికితోడ్పడాలని కోరారు.

## రంజాన్ సందర్భంగా సరుకులు పంపిణీ



**కోదాడ రూరల్ మార్చ్ 29 (ప్రజాజ్యోతి )** కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో ఇస్లాం మతస్తులకు రంజాన్ పండుగ సందర్భంగా తూమాటి వరదారెడ్డి, విజయలక్ష్మి, చిట్టిపోలు వీరనాగప్రసాద్, దుర్గాదేవి, వేపాటి శ్రీనివాసరెడ్డి, ప్రశాంతి, షేక్ అహ్మద్, జక్య దంపతుల దాతృత్వంతో శనివారం సరుకులు పంపిణీ చేశారు. నన్నే సాబ్, నన్నే బీ, చాంద్ బి, జానిబీ, ముంతాజ్ కుటుంబాలకు సరుకులు అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, తూమాటి పుష్పమ్మ, రఫీ, కుక్కడపు సైదులు, చింతా సత్యమారెడ్డి, పెరమాల వెంకటేశ్వర్లు, హసన్ జానీ పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామారావు**



**గరిడేపల్లి,మార్చి 29(ప్రజా జ్యోతి):**భారతదేశం అభివృద్ధి చెందటానికి యవత కీలక పాత్ర పోషిస్తుందని హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామారావు అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వారం రోజులుగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగం-(ఒకటి) స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి యువత వ్యక్తిత్వం మరియు స్వభావాన్ని అభివృద్ధి చేయడం ప్రాథమిక లక్ష్యమని 'సేవ ద్వారా విద్య' అనేది ఎన్ఎస్ఎస్ యొక్క ఉద్దేశ్యమన్నారు.ఎన్ఎస్ఎస్ విద్యార్థి,వాలంటీర్లు మహిళా సాధికారత,మహిళా భద్రత, పరిశుభ్రత,లైంగిక విద్య, వైవాహిక వేధింపులు, ఆత్మరకణ ఉపాధి కల్పన, సమగ్ర అభివృద్ధి మరియు గ్రామస్తుల కోసం ప్రభుత్వ పథకాల గురించి అవగాహన వంటి ప్రాథమిక అంశాలపై దృష్టి సారించారన్నారు. ఈ శిబిరం గొప్ప విజయాన్ని సాధించిందని అయితే, రాబోయే రోజుల్లో గ్రామం యొక్క చిత్రాన్ని మెరుగుపరచడానికి ఇంకా చాలా చేయాల్సి ఉందన్నారు. శిబిరం ముగిసిన తర్వాత వాలంటీర్లు తమతో అనేక పాఠాలు మరియు జీవితకాల అనుభవాలను తెలుసుకున్నారు.విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ నాగమణి, కళాశాల అధ్యాపకులు డా,నగేష్ దూపటి, లక్ష్మీనారాయణ,సైదా నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్-%×% బి.నాగార్జున, యూనిట్-%××% ఎస్.బాలరాజు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ యుగాది ప్రజా సంక్షేమ పాలనకు పున:రంకితం కావాలి

**- నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మందుల**



**తుంగతుర్తి, మార్చి 29,(ప్రజా జ్యోతి):**ఉగాది అంటే యుగానికి ఆది అని అర్థం. అందుకే ఈ పండుగకు యుగంఆది=యుగాది లేదా ఉగాది అని పేరు వచ్చింది. తెలుగు పంచాంగం ప్రకారం వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమినాడు కృతయుగం ప్రారంభమైంది కాబట్టి అప్పటినుండి చైత్ర శుద్ధ పాడ్యమి రోజును ఉగాదిగా జరుపుకుంటున్నాం. అలాంటి ఉగాది జరుపుకుంటున్న తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మందుల సామేల్ శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ నివాసంలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ తెలుగు సంవత్సరాదిలో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, రైతుల ఇంట సిరిసంపదలు వెల్లువిరియాలనే దేవతామూర్తులకు ప్రార్థించారు. భగవంతుడు సంకల్పంతో ప్రజలు ఆశీస్సులతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ఉమ్మడి జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని సర్వతో ముఖాభివృద్ధిగా మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వ రాక్షస పాలనను అంతమొందించి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్, ఎడ్ల అశోక్ రెడ్డి, జుమ్మి లాల్ నాయక్, కందుకూరి లక్ష్మయ్య, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

**-బందోబస్తు విధులు నిర్వహణపై సిబ్బందికి సూచనలు**

**-ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చూసుకోవాలి**

**-జిల్లా ఎస్పీ నరసింహ**

**హుజూర్ నగర్ మార్చి 29 (ప్రజా జ్యోతి)**ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తులో పోలీసు సిబ్బంది సమన్వయంతో పని చేయాలి అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఆదివారం రోజున హుజూర్నగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక గ్రీన్ వుడ్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన బ్రీఫింగ్ సమావేశం నందు పోలీసు బందోబస్తు విధులపై సిబ్బందికి ఎస్పి నర్సింహ్ ఐపీఎస్ సూచనలు చేసారు. సమన్వయంతో పని చేయాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పునరుద్ధరించాలని కోరారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది బాగా పనిచేయాలన్నారు.





అందరికీ సరిపడ వసతి ఏర్పాటు చేశాం అన్నారు, విధులు నిర్వర్తిస్తునే ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా మంచినీరు ఎక్కువగా త్రాగుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది, డీఎస్పీలు , సిఐలు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# సభకు బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

**-ముఖ్యమంత్రి పర్యటనకు పోలీసు పటిష్ట బందోబస్తు.**
**-బందో బస్తులో 1500 మంది పోలీసు సిబ్బంది.**
**-సభకు వచ్చే ప్రజలు, వాహనదారులు పోలీసు సూచనలు పాటించాలి.**
**-మీటింగ్ ప్రాంగణానికి అన్ని మార్గాల్లో వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు కేటాయింపు.**
**-సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ ఐపిఎస్,**



**హుజూర్ నగర్ మార్చి 29 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ పర్యటన సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీసు అన్ని రక్షణ ఏర్పాట్లు చేయడం జరిగినదని జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ తెలిపారు.పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, మార్గాలు, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని ఎస్పీ, పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1500 మంది పోలీసు సిబ్బంది రక్షణ బందోబస్తు నిర్వహిస్తారు అన్నారు. అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లా యంత్రాంగం, ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పని చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే వారి వాహనాల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వాహనాలు ట్రాఫిక్ జామ్ అవకుండా చర్యలు తీసుకున్నాము. వాహనాల మళ్లింపు, వాహనాల పార్కింగ్ ప్రణాళిక చేశాం అన్నారు. సభాప్రాంగణానికి చేరుకునేలా అన్ని మార్గాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. కార్యక్రమానికి వచ్చే వారు వారి యొక్క వాహనాలను ఆయా మార్గాల్లో ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి, మార్గం మధ్యలో పోలీసు వారి సూచనలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునేది ఇలా

**హుజూర్ నగర్ మార్చి 29 (ప్రజా జ్యోతి)**నేడు జరగబోవు సభకు కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చే వెహికల్స్ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునేందుకు రూట్ మ్యాప్ ల ద్వారా సభకు చేరుకోవాలని ఎస్పీ కే. నరసింహారావు ఐపిఎస్ కొరారు.-పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి వైపుగా వచ్చే బస్సులు, ట్రక్కులు హుజూర్నగర్ టౌన్ ఇందిరగాంధీ చౌరస్తా నుండి కుడివైపుగా వెళ్లి సాయిబాబా థియేటర్, మైనారిటీ స్కూల్ ముందు నుండి వెళ్లి గ్రీన్-హుడ్ స్కూలు వెనకాల పార్కింగ్ ప్రదేశానికి చేరుకోవాలి.-పాలకీడు నేరేడుచర్ల గరిడేపల్లి నుండి వచ్చే కార్లు, ఆటోలు, ఇతర చిన్న వాహనాలు హుజూర్నగర్ టౌన్ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద కుడివైపుగా వెళ్లి, శాంతిస్తూపం నుండి ఎడమ వైపుగా కె ఎస్ ఆర్ కాలని (కామిశెట్టి రామయ్య నగర్) కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకోగలరు.-మఠంపల్లి వైపుగా వచ్చే బస్సులు, ట్రక్కులు చౌటపల్లి, బక్కమంతుల గూడెం గ్రామాల మీదుగా వేపలసింగారం వైపు నుండి ఎడమ వైపు తిరిగి హుజూర్నగర్ బైపాస్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి వి పి ఆర్ వెంచర్ వద్ద పార్కింగ్ చేసుకోగలరు.-మఠంపల్లి వైపుగా వచ్చే కార్లు జీపులు ఆటోలు ఇతర చిన్న వాహనాలు వేపల సింగారం వైపు నుండి ఎడమవైపుకు తిరిగి హుజూర్నగర్ బైపాస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కుడివైపుకు తిరిగిన తర్వాత జె ఎస్ డి, పిట్టల రవి వెంచర్ నందు పార్కింగ్ చేసుకోగలరు.-చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల వైపు నుండి వచ్చే బస్సులు, ట్రక్కులు వేపు సింగారం ఎఫ్సీఐ గోదాం మీదుగా హుజూర్నగర్ బైపాస్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎడమ వైపుకు తిరిగి వచ్చి కుడివైపు వి పి ఆర్ వెంచర్ కాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోగలరు.-చింతలపాలెం, మేళ్లచెరువు వైపు నుండి వచ్చే కార్లు, జీపులు, ఆటోలు వేపుల సింగారం ఎఫ్ సి ఐ గోదాం మీదుగా హుజూర్నగర్ బైపాస్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎడమవైపుకు వచ్చిన తర్వాత జె ఎస్ డి మరియు పిట్టల రవి వెంచర్ కాళి ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోగలరు.-మోతే, నడిగూడెం, మునగాల, అనంతగిరి, కోదాడ పట్టణం మొదలగు ప్రాంతాల నుండి వచ్చే బస్సులు, ట్రక్కులు హుజూర్నగర్ ఎన్ఎస్పి కాలువ ఎడమవైపు బైపాస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కుడివైపు వచ్చి వి పి ఆర్ వెంచర్ కాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవచ్చు. -మోతే, నడిగూడెం, మునగాల, చిలుకూరు, కోదాడ టౌన్ నుండి వచ్చే కార్లు జీపులు హుజూర్నగర్ ఎన్ఎస్పి కాలువ ఎడమవైపు మీదుగా ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ నుండి కుడివైపుగా వచ్చి జేఎస్డి మరియు పిట్టల రవి వెంచర్ కాళీ ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోగలరు.

# అద్భుతమైన రికార్డు సృష్టించిన టిడిపి

**ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం**
**నియోజకవర్గ ఇన్చార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్**

**గరిడేపల్లి,మార్చి 27(ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అద్భుతమైన విజయంతో ఎవరూ చెరపలేని రికార్డును సృష్టించిందని నియోజకవర్గం మండవ వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వతంత్ర లభించిందని నాటి పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎన్టీఆర్, చంద్రబాబులు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాంతంలో విద్య వైద్యం ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.రాష్ట్రంలో మిగులు బడ్జెట్ తెలుగుదేశం పార్టీకి సాధ్యపడిందన్నారు. అన్నగారిన వర్గాల కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీసర నాగయ్య ముదిరాజ్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, పార్లమెంట్ నాయకులు పోలగాని సురేష్ గౌడ్,ఎస్టి సెల్ నాయకులు రవి నాయక్, నియోజకవర్గ నాయకులు తమ్మిశెట్టి రాములు,గ్రామ నాయకులు మామిడి వెంకన్న గౌడ్,నరసింహ,రాములు, తదితరులు పాల్గొన్నారు.



## అల్లా దీవెనలతో అంత మంచి జరగాలి

**- ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే మందుల ఈద్ ముబారక్**



**తుంగతుర్తి, మార్చి 29,(ప్రజా జ్యోతి):**అల్లా దీవెనలతో నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ ను పురస్కరించుకొని శనివారం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమాన సమానత్వానికి, కరుణకు దాతృత్వానికి ప్రత్యేక అని ఎమ్మెల్యే సామెల్ అన్నారు. కటోర ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ, దాన ధర్మాలతో దాతృత్వం, సామూహిక ప్రార్ధనలతో ధార్మిక చింతన, ఐకమత్యం.. ఈ పండుగ మానవాళికిచ్చే సందేశం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మీ సంక్షేమం కోసం ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యే వద్దకు రమ్మన్నా సిద్ధం...!

**- ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**





**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):** ముస్లింల సంక్షేమం కోసం అవసరమైన పనులను అడిగేందుకు మీకోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వద్దకు రమ్మన్న సిద్ధంగా ఉన్నానన్నారు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కరరావు. శనివారం పట్టణంలోని చిన్న మసీదులో అయన ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అన్నారు. అప్పుడు మేము రంజాన్ తోఫా ముస్లిం కుటుంబాలకు అందజేశామని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చే తోఫా కూడా కట్ చేసిందన్నారు. పట్టణంలో షాదీఖానా నిర్మాణం కోసం గతంలో తాను రెండు కోట్ల నిధులు మంజూరు చేయించానని, అవి లాప్స్ కాకుండా ప్రస్తుత పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లింలందరూ కలిసి రమ్మంటే వారి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కలిసేందుకు వస్తానన్నారు. ఆయన అనుమతిస్తే త్వరగా పనులు పూర్తి చేసి ముస్లింలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ లౌకికవాదంతో ముస్లిం సంక్షేమం కోసం ఎక్కువ కృషి చేసింది కేసీఆర్ అని గుర్తు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమిస్తాలతో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, వారి ప్రార్థనలు ఫలించి నియోజకవర్గం అంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎండి షోయబ్, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలోనే ఇది చారిత్రాత్మక ఘట్టం

**-పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట**
**-భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణా నుండి మొదలు**
**-ఆహార భద్రతకు సోనియాగాంధీ పెద్దపీట**
**- సోనియా గాంధీ ఆలోచనను అమలులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం**
**-చౌక ధరల దుకాణాలలో బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు**
**-డీలర్ల కమిషన్ పెంపుకు యోచన**
**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్ మార్చి 29 (ప్రజా జ్యోతి)**
సన్న బియ్యం పంపిణీ పథకం స్వతంత్ర భారత దేశ చరిత్రలోనే ఇది చారిత్రాత్మక ఘట్టం అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారుఉగాది పండుగ రోజున హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించ తల పెట్టిన సన్న బియ్యం పథకం కార్యక్రమ నిర్వహణ పనులను శనివారం రోజు ఆయన పర్యవేక్షించారు.పథకం ప్రారంభం అనంతరం హుజుర్నగర్ లో జరుప తల పెట్టిన భారీ బహిరంగ సభ విజయవంతానికి గాను ఆయన కోదాడ,హుజుర్నగర్ నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేసి లీడర్,క్యాడర్ తో సమన్వయ సమావేశాలు నిర్వహించారు.చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కరిస్తున్న శు భసందర్భంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయ్యేలా ఆయన కార్యాచరణను రూపొందించుకున్నారు.ఈ సందర్భంగా ఆయా సన్నాహక సమావేశాలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కడా లేని విదంగా తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా ఇంత పెద్ద నిర్ణయం తీసుకుందన్నారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలతో పాటు మధ్యతరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చి ఆమె కల సాకారం చేయబోతున్నామని ఆయన తెలిపారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.పెదప్రజలకు ఆహారభద్రత కల్పించేందుకు ఇంతకు మించిన పథకం మరోటి ఉండబోదన్నారు
ఈ పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల పది లక్షల మందికి ప్రయోజనం కలగ నున్నట్లు ఆయన వివరించారుఅంటే రాష్ట్ర జనాభాలో సుమారు 84 శాతం ప్రజలకు లబ్ది చేకూరనుందని ఆయన స్పష్టం చేశారుఅందుకు గాను ఖరీఫ్ సీజన్ లో 4.41 లక్షల మంది రైతుల నుండి 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారుపెదప్రజలకు సన్నబియ్యం అందించాలన్న సంకల్పంతోటే రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ నుండి సన్నాలకు 500 రూపాయల బోనస్ తో ప్రోత్సాహించిందన్నారు.తద్వారా రాష్ట్రంలో సన్నాల దిగుబడి గణనీయంగా పెరిగిందన్నారు.బోనస్ రూపంలో రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి 1,199 కోట్ల రూపాయలను బోనస్ రూపంలో రైతులకు చెల్లించినట్లు ఆయన తెలిపారు.దొడ్డు బియ్యం తినేందుకు ప్రజలు అనాసక్తత కనపరచడంతో పాటు తిరిగి అమ్ముకోవడంవల్ల పక్కదారి పడుతున్నాయన్నారు.వీటన్నింటినీ అధ్యయనం చేసిన మీదటనే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకానికి అంకురార్పణ చుట్టిందన్నారు
ప్రస్తుతం రాష్ట్రంలో 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా 2.8 కోట్ల లబ్ధిదారులు నమోదు అయి ఉన్నారన్నారు.అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు అధనంగా మరో 30 లక్షల ధరఖాస్తులు వచ్చాయన్నారు.ఇందులో ప్రస్తుతం ఉన్న తెల్ల కార్డులలో చేర్పులకై ధరఖాస్తు పెట్టుకున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల సంఖ్య 3.10 కోట్లకు చెరుకుంటుందన్నారు.కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీ త్వరలోనే ఉంటుందని త్రివర్ణపు రంగులో తెల్ల రేషన్ కార్డులు ఏ.పి.ఎల్ వారికి గ్రీన్ కలర్ లో ఉంటాయన్నారు.అదే విదంగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను కేవలము బియ్యానికి మాత్రమే పరిమితం చెయ్యకుండా ఇతర నిత్యావసర సరుకుల పంపిణీని కుడా చెప్పట్ట నున్నట్లు ఆయన వెల్లడించారు.అదే సమయంలో చౌక ధరల దుకాణాల డీలర్లకు కమిషన్ పెంచి వారి ఉపాధికి ప్రభుత్వం ఇతోధికంగా చేయూత నందిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ ఎమ్మెల్యే :వేముల వీరేశం



**చిట్యాల మార్చి 29(ప్రజా జ్యోతి)**ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామన్నపేట,చిట్యాల, నార్కెట్‌పల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,సిఐ కైకూరు నాగరాజు,తహసిల్దార్ కృష్ణా నాయక్,ఎస్సై నకిరేకంటి ధర్మ, కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య,ఎండి ఇబ్రహీం,కోనేటి యాదగిరి,బొబ్బలి రామిరెడ్డి,యాకరి లింగస్వామి,బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ,ముబీన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క, మహేష్ కుమార్ గౌడ్ లను కలిసిన టి పి ఎస్ ఎఫ్ నాయకులు





**మిర్యాలగూడ, మార్చి 29,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఫెడరేషన్ నాయకులు పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ( ధనసరి అనసూయ ), టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను కలిశారు. గ్రేడ్ -4 పంచాయతీ కార్యదర్శుల ప్రొవిషనరీ పీరియడ్ కు సంబంధించిన మెమో విడుదల చేసినందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో మంత్రి సీతక్క, మహేష్ కుమార్ గౌడ్ లను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎఫెక్టివ్ డేట్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సందీప్, వరుణ్, హరికృష్ణ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మహాసభను విజయవంతం చేయండి.

**-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.**

**మునగాల మార్చి 29 ప్రజా జ్యోతి):-**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రేషన్ దుకాణాలలో సన్న బియ్యం కార్యక్రమాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన అనంతరం హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించే భారీ బహిరంగ సభ కార్యక్రమానికి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.



## సూర్యాపేట బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా కొంపల్లి లింగయ్య





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):**సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది,సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి లింగయ్య యాదవ్ గెలుపొందారు.వైస్ ప్రెసిడెంట్ గా గుంటూరు మధు,జనరల్ సెక్రటరీగా సుంకరబోయిన రాజు,జాయి ంట్ సెక్రటరీగా దావుల చిన వీర ప్రసాద్,ట్రెజరర్ గా ఎండి అబ్దుల్ లతీఫ్,గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ధరావత్ వీరేష్ కుమార్ గెలుపొందారు. కార్యవర్గ సభ్యులు గా కాసం సరిత, కుంచం చంద్రకాంత్, జటంగి శ్రీనాథ్, మంచి నీళ్ల లక్ష్మణ్, అనంతల సందీప్ లు గెలుపొందారు.అధ్యక్షుడిగా గెలుపొందిన కొంపెల్లి లింగయ్య తదితరులకు మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైవి, పుట్టా కిషోర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు అడిషనల్ పీపీ నాతి సవిందర్, గొండ్రాల అశోక్,నల్లగుంట్ల అయోధ్య,మీలా రమేష్,మోదుగు వెంకట్ రెడ్డి,మీసాల శ్రీనివాస్,జే.తిరుమల్,కృష్ణ గౌడ్,చంద్ర మౌళి,ఉత్కూరి సైదులు,తదితరులు అభినందనలు తెలిపారు.

## హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక రంజాన్ పండుగ

**రామన్నపేట, మార్చి 29 (ప్రజా జ్యోతి)**హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక రంజాన్ పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.మండల కేంద్రంలో హుస్సేనియా మసీద్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శనివారం నాడు మసీదులో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అండగా ఉంటుందని అన్నారు. హిందూ ముస్లింల ఐక్యతక ు ప్రతీక రంజాన్ పండుగ అన్నారు.రామన్నపేట కబ్రాస్తాన్ ప్రహరీ గోడకు ఐదు లక్షలు, స్టోర్ రూమ్ కోసం ఐదు లక్షల రూపాయలు ప్రొసీడింగ్ కాపీని అందజేశారు.ఈ కార్యక్రమంలో వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, జిల్లా వెంకటేశం, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, బత్తుల నవీన్ ఎండి అన్వర్, ఎండి అక్రమ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

